క్లుప్తంగా

పాఠశాలలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలి


సమీక్ష నిర్వహిస్తున్న ఉప విద్యాశాఖాధికారి పగడాలమ్మ

టెక్కలి: ప్రతీ మండలానికి రెండో ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన అధికారులంతా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని టెక్కలి ఉప విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ సూచించారు. టెక్కలి డివిజన్ పరిధిలోని 16 మండలాల్లో ఇటీవల రెండో ఎంఈవోలుగా బాధ్యతలు స్వీకరించిన వారితో టెక్కలిలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మరింత నాణ్యమైన బోధన, మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటీవల పదో తరగతి ఫలితాల్లో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధిగా అమలు చేయాలన్నారు.

'గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి'


మొక్కలు నాటుతున్న డీఎల్‌పీవో రమణ తదితరులు

టెక్కలి: జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ప్రతీ గ్రామం పరిశుభ్రంగా ఉండాలని డీఎల్‌పీవో ఐ.వి.రమణ సూచించారు. నందిగాంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్యాలయాలు, ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలు, గ్రామాల్లో చెరువు గట్లు, బహిరంగ ప్రదేశాల్లో సామాజిక స్పృహతో మొక్కలు నాటే విధంగా చైతన్యం కల్పించాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురిసే సీజన్ కావడంతో ఇప్పుడు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.

తాగునీటి సరఫరాకు తక్షణ చర్యలు


పనులు పరిశీలిస్తున్న అధికారులు

కోటబొమ్మాళి: మండలంలోని శ్రీజగన్నాథపురం జగనన్న కాలనీలో తాగునీటి సరఫరాకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు టెక్కలి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయరాజు తెలిపారు. కాలనీలో జేఈ కావ్యశ్రీతో కలిసి శుక్రవారం పర్యటించారు. సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి పైప్‌లైన్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు.

సామూహిక అక్షరాభ్యాసం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని తేలుకుంచి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని శుక్రవారం నిర్వహించారు. వేద పండితుడు రేజేటి ప్రభాకర శర్మ సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, చిన్నారులతో శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, హెచ్‌ఎం బెండి గోవిందరావు, మంజరీ త్రిపాఠి, బి.నాగేశ్వరరావు, కె.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

టెక్కలి: విద్యార్థులంతా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ అన్నారు. స్థానిక కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులంతా కలిసి శుక్రవారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, అధ్యాపకులు ల్యూక్‌పాల్, బాలకృష్ణ, ఎ.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం

కంచిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యమిస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని జాడుపూడి ఆర్‌బీకే వద్ద ప్రభుత్వం సబ్సిడీతో సరఫరా చేస్తున్న విత్తనాలను జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిల ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పలికల ద్రాక్షాయణి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవో సత్యంకు సత్కారం

కాశీబుగ్గ: పలాస మండల విద్యాశాఖాధికారి-2గా విధులకు హాజరైన చెరుకుపల్లి సత్యంను కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా మాదిగ ఎంప్లాయీస్, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎం.బుజింగరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకూ పరిష్కారం...

జగనన్న సురక్షతో సాధ్యం


కవిటి: టీవీలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని వింటున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు


సంతబొమ్మాళి: ప్రోగ్రామ్‌ను తిలకిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

కవిటి: ప్రజల ప్రతీ సమస్యకూ పరిష్కారం చూపేలా ప్రభుత్వం తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పాటు వివిధ సచివాలయాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం సందేశాన్ని వర్చువల్‌గా ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లు టీవీల్లో వీక్షించారు. కవిటి సచివాలయంలో జేసీఎస్ మండల కన్వీనర్ జె.యుగంధర్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

సంతబొమ్మాళి: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభమైన జగనన్న సురక్ష ప్రోగ్రామ్‌ను తిలకించారు. కార్యక్రమంలో పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఎంపీడీవో ప్రేమలీల, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, కె.సతీష్, ఎన్ని మన్మథరావు, తహసీల్దార్ చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

కోటబొమ్మాళి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం వర్చువల్ ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తే బాధ్యత అధికారులు, వలంటీర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, మండల పరిషత్ ప్రత్యేకాధికారి మంద లోకనాథం, మండల జేఈ లతాశ్రీ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కావ్యశ్రీ, డ్వామా జేఈ హరిప్రసాద్, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బి.మురళీధర్, జిల్లా రైతు సమాఖ్య అధ్యక్షుడు కవిటి రామరాజు, జేసీఎస్ కన్వీనర్ జి.నాగభూషణరావు, సర్పంచ్‌లు నూక సత్యరాజ్, సుంకరి జనార్దన, ఎస్‌వీ రమణ, కాళ్ల సంజీవరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు దుక్క రామకృష్ణ, రంజా రాజూబాయ్, బమ్మిడి శ్రీనివాస్, అక్కురాడ సురేష్, వాన ఆదినారాయణ, దుంపల ఉమ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో పేదలకు మేలు

ఇచ్ఛాపురం: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమంతో పేదలకు మేలు జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించిన సురక్ష కార్యక్రమాన్ని కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక్ష ప్రసారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, వార్డు కౌన్సిలర్లు బచ్చు జగన్నాథం, పి.తేజేశ్వరరావు, నాయకుడు టింక లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: పేదల మేలు కోరుతూ నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ సచివాలయాల ఎంఎల్‌వో చినపాన సాయి సందీప్ కోరారు. ఈదుపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు సర్పంచ్ నర్తు వరప్రసాద్, కన్వీనర్లు రామచంద్రరెడ్డి, బచ్చు పురుషోత్తం, బొనమాళి బెహరాలు ఉన్నారు.

సోంపేట: జగనన్న సురక్షతో గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంచుకున్న పదకొండు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో కంచిలి ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, సర్పంచ్ నగిరి ప్రభావతి, వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, పంచాయతీ ఈవో వరప్రసాద్, ఎంఎల్‌వో సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమాయత్తం కావాలని టెక్కలి ఎంపీపీ ఎ.సరోజనమ్మ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీసీకి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అలాగే నందిగాం మండల పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తితో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.


ఇచ్ఛాపురం: ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి తదితరులు


కోటబొమ్మాళి: వర్చువల్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న దువ్వాడ వాణి తదితరులు


టెక్కలి: సీఎం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఎంపీపీ సరోజనమ్మ తదితరులు

'జుత్తు' సేవలు మరువలేనివి


జగన్నాయకులు విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మందస: పలాస నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా జుత్తు జగన్నాయకులు అందించిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని బిడిమిలో ఉన్న జుత్తు జగన్నాయకులు ఘాట్, భేతాళపురం, నారాయణపురం, హరిపురం గ్రామాల్లో స్వర్గీయ జుత్తు జగన్నాయకులు 65వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు మార్గదర్శిగా జుత్తు జగన్నాయకులు మారారని, పలాసకు మొదటి ఎమ్మెల్యేగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. జగన్నాయకులు నిజమైన ప్రజాసేవకుడని, రాజకీయాల్లో ఇటువంటి నాయకులు ఉంటే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాజకీయాల్లో ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. అంతకుముందు ఆయా గ్రామాల్లోని జగన్నాయకులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడి సింహాద్రి, డాక్టర్ వైఎస్సార్ హెచ్‌యూ బోర్డు మెంబరు బత్తిని లక్ష్మీనారాయణ, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సాొర ఢిల్లేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి దున్న హరికృష్ణ, మాజీ సర్పంచ్ గుంటు పార్వతి, కీలు లోకనాథం, కొమర వాసు, మాజీ ఎంపీటీసీ మామిడి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మిగులు సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

కవిటి: మండలంలోని రాజపురం ఏపీ మోడల్ స్కూల్‌లో ఏడు, ఎనిమిది, తొమ్మిదో తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 26వ తేదీలోగా ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మాడెం ఈశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 28వ తేదీన జరిగే ప్రవేశపరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాప్తిగా ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు.

కంచిలి: మండలంలోని మఠంసరియాపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఏపీ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతిలో మిగిలిన సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రిన్సిపాల్ ఎస్.శివప్రసాద్ వెల్లడించారు. ఈనెల 28వ తేదీలోపు అర్హులైన విద్యార్థులు పాఠశాల వద్దకు వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 30న మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని, మెరిట్ ఆధారంగా విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 99859 75684, 83744 33269 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



తమను రెగ్యులర్ చేసినందుకు గానూ స్థానిక టీకేఆర్ కల్యాణ మండపం వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి కాంట్రాక్ట్ ఉద్యోగులు మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, జిల్లాలో వివిధ శాఖల్లో రెగ్యులర్ అయిన ఉద్యోగులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. - కాశీబుగ్గ

వైఎస్సార్‌సీపీ హయాంలో అభివృద్ధి


లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- సోంపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం

సోంపేట: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట సచివాలయం-1 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలోని అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అర్హులకు సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోతే, సచివాలయంలో సమస్య తెలియజేస్తే సమస్యలు పరిష్కరించి వెంటనే పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సోంపేట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాస్, పైల దేవదాస్‌రెడ్డి, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి, పార్టీ నాయకులు పాడుగు కామేష్, రేగు బాలయ్య, మల్లా వెంకటరమణ, కోల తిరుపతిరావు, బంగారు పాపారావు, రమేష్, నెహ్రూ, తోట ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీకి నివాళులు

కాశీబుగ్గ: స్థానిక బంకేశ్వరమ్మ ఆలయం వద్ద శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాలవలస వైకుంఠరావు, జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ, అమ్మ ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీరామానంద స్వామి, పలాస మండల బీజేపీ అధ్యక్షుడు సనపల సంఘం నాయుడు, ప్రధాన కార్యదర్శి దువ్వాడ రామారావు, పిట్ట చంద్రయ్య, బత్తిని ఉమారావు, బి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

'సంగీత కళాశాల ఏర్పాటు చేయాలి'


మంత్రి అప్పలరాజుకు ఆహ్వానం పలుకుతున్న నాయీ బ్రాహ్మణులు

కాశీబుగ్గ: జిల్లాలో సంగీత కళాశాల ఏర్పాటు చేయాలని నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న జిల్లాస్థాయి నాయీ బ్రాహ్మణ చైతన్య సదస్సుకు హాజరవ్వాలని క్యాంప్ కార్యాలయంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు శుక్రవారం ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ సంగీతం రేపటి తరానికి అందించేందుకు సంగీత కళాశాల ఏర్పాటు అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల తీసుకున్న కొన్ని నిర్ణయాలతో నాయీ బ్రాహ్మణులకు ఆత్మగౌరవం పెరిగిందన్నారు. దేవాలయాల పాలక మండలిలో చోటు కల్పించడం చారిత్రాత్మకమైనదని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కె.కృష్ణప్రసాద్, కె.రమణమూర్తి, బలగ తేజ, కొవ్వాడ సూర్యనారాయణ, టి.కర్రన్న, కాశీబుగ్గ సంఘ అధ్యక్షుడు నౌగాపు కుమార్, ఎస్.రాజారావు, జగన్ ధర్మారపు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటి తలుపు తట్టి పథకాలు అందిస్తాం


జోరువానలోనూ గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహిస్తున్న మంత్రి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

మందస: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరికీ మేలు జరుగుతోందని, ప్రతి ఇంటి తలుపు తట్టి మరీ పథకాలు అందిస్తున్నామని రాష్ట్ర పశు సంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మందస మండలం సిరిపురం పంచాయతీలో సర్పంచ్ గుడియా హేమలత సాహు అధ్యక్షతన శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీలు, రాజకీయాలు, వర్గాలకు అతీతం పథకాలు అందజేస్తున్నామన్నారు. సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోతే సకాలంలో పరిష్కరించి న్యాయం చేస్తున్నామని చెప్పారు. కాగా, జోరువానలోనూ మంత్రి ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలను పరిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, పొత్తంగి సర్పంచ్ దల్లి కిరణ్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీ రమేష్ పంతులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు దల్లి జానకిరావురెడ్డి, సురేష్‌కుమార్ పాణిగ్రాహి, సూర్యనారాయణ సాహు, ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, డిప్యూటీ తహసీల్దార్ కె.విజయలక్ష్మి, ఏఈలు కణితి కృష్ణారావు, గార రామ్మోహనరావు, జి.ప్రసన్నకుమార్, ఏపీఓ బి.వి.హరికృష్ణ, ఏపీఎం గొడబ ప్రసాదరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గున్న రమణ, కురాసాహు, కొల్లాన సోమేశ్వరరావు, నగిరి పద్మనాభం, డాక్టర్ రామచంద్రమహంతి పాల్గొన్నారు.



- మర్యాదపూర్వక భేటీ

కొత్తగా ఏర్పడిన టెక్కలి పోలీసు సబ్ డివిజన్ కార్యాలయానికి ఇటీవల డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డి.బాలచంద్రారెడ్డిని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు నియోజకవర్గంలో పరిస్థితులపై చర్చించారు. ఆమెతో పాటు ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సంతబొమ్మాళి జెడ్పీటీసీ పి.వసంత్‌రెడ్డి, వివిధ మండలాలకు చెందిన నాయకులు జి.అప్పలరెడ్డి, జి.మోహన్‌రెడ్డి, పి.మోహన్‌రావు, పి.శ్రీను, కె.కామేష్, ఆర్.మురళీరెడ్డి, బి.రాకేష్, పి.అప్పలనాయుడు, జి.జోగారావు, టి.లోకేష్, ఎ.రవి, బి.శ్రీను, టి.చందు, ఎ.రాహుల్ తదితరులు పాల్గొన్నారు. - టెక్కలి

బొడ్డేపల్లి విగ్రహావిష్కరణకు తరలిరండి


మాట్లాడుతున్న ఎంపీపీ ఉమ తదితరులు

కోటబొమ్మాళి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించనున్న దివంగత బొడ్డేపల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలి రావాలని ఎంపీపీ రోణంకి ఉమ, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు కోరారు. ఎంపీపీ చాంబర్‌లో శుక్రవారం వారు మాట్లాడుతూ.. బొడ్డేపల్లి రాజగోపాల్‌రావు వంశధార కాలువను తెచ్చి జిల్లాను సస్యశ్యామలం చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం శత జయంతి ఉత్సవాలను జరుపుతోందన్నారు. దీనిలో భాగంగా మంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా బొడ్డేపల్లి విగ్రహావిష్కరణ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు రామారావు, రోణంకి మల్లయ్య, పేడాడ వెంకటరావు, బొడ్డు అప్పన్న, ఎస్.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

శతశాతం రాయితీపై విత్తనాలు


రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: రైతులకు ప్రభుత్వం శతశాతం రాయితీపై అందిస్తున్న కంది విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దక్కత సూకయ్యరెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు రాయితీపై కంది విత్తనాలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పిరియా శ్రీదేవి మాట్లాడుతూ పప్పు దినుసులు దిగుబడి పెంచేందుకు జాతీయ ఆహార భద్రతా మిషన్ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలను సరఫరా చేయడం జరుగుతోందన్నారు. మండలానికి ఎనిమిది క్వింటాళ్ల విత్తనాలు కేటాయించడం జరిగిందని, మండలంలోని ప్రతీ రైతు భరోసా కేంద్రానికి 44 కేజీల చొప్పున కేటాయించిన నేపథ్యంలో రైతులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మండల పార్టీ కన్వీనర్ పిట్ట ఆనంద్, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, నీలాపు సీరధిరెడ్డి, భాస్కర్‌పాడి, ఇసురు తులసీరాం, బింగి నీలాద్రి, ఉప్పాడ రాజారెడ్డి, రాంపత్ని చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ప్రభుత్వం పెద్దపీట

సోంపేట: విద్యకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఆణిముత్యాలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకంతో పాటు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, ప్రిన్సిపాల్ చిన్నాజీ వర్మ, గేదెల శ్రీను, ఆట్ల నవీన్ పాల్గొన్నారు.

కంచిలి: పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు పురస్కారాలతో ప్రోత్సహిస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దశ్రీరాంపురం, మకరాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో, జాడుపూడి కేజీబీవీలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.